గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్. సుభాష్ రెడ్డి

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. బి.శివ శంకర్ రావు

ఎఫ్.సి.ఏ.నెంబరు.14/2015

తీర్పు: (గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి ద్వారా)

అప్పీలుదారు-భర్త యొక్క గౌరవ న్యాయవాది, మరియు పార్టీ వ్యక్తి గా హాజరైన ప్రతివాది-భార్య యొక్క వాదనలు వినినాము., మరియు వారి అభ్యర్థనపై,అప్పీలు వాదనలు వినినాము మరియు ఎడ్మిషన్ దశలోనే పరిష్కరించబడినది.

**2.** 1954, ప్రత్యేక వివాహ చట్టము, సెక్షన్ (27) (1) (బి) క్రింద వేసిన పిటిషన్ను, ప్రతివాది-భార్య విడిచిపెట్టి వెళ్లిపోవుట మరియు క్రూరత్వముల ఆధారంగా, వివాహ రద్దు ఉపశమనమును అనుమతించుచూ, మరియు అతని పిల్లల స్వాధీనమును హక్కుగా కోరుటకు తిరస్కరిస్తూ, కానీ, ప్రతివాది-భార్య ఇంటి దగ్గర ప్రతి నాల్గవ ఆదివారం మధ్యాహ్నం 2.00, నుండి సాయంత్రం 5:00 గంటల మధ్యకాలంలో కల్సుకొనుటకు, ప్రతివాది-భార్యకు అనుమతించవలెనని ఆదేశించుచూ, అదనపు కుటుంబ న్యాయస్థానం, హైదరాబాద్ ఓ.పి.నెంబరు.243/2012లో, 25-09-2103న పాక్షికంగా, అనుకూలంగా, జారీ చేసిన ఉత్తర్వు మరియు డిక్రీల వలన వ్యధితుడైన అప్పీలుదారుడు-భర్త 1984, కుటుంబ చట్టం, సెక్షన్ 19 క్రింద ప్రస్తుత అప్పీలు దాఖలు చేసెను.

**3.** క్రింది కోర్టు యొక్క నిర్దిష్ట ఆదేశములున్నప్పటికీ, ప్రతివాది-భార్య ఇంట్లో ప్రవేశించి పిల్లలను కలయుటకు అతనికి అనుమతించబడ లేదనియు మరియు తనపైన, ప్రతివాది-భార్య క్రిమినల్ కేసులు వేయుట దృష్ట్యా,తాను పిల్లలను తన

ఇంటికి తీసుకు వెళ్తుతున్నట్లుగా, అప్పీలుదారుడు-భర్త యొక్క వ్యధ.

**4.** మరొక ప్రక్క, అప్పీలుదారు-భర్త పిల్లలను తన ఇంటికి తీసుకుపోతున్నట్లు మరియు సవతి తల్లిలో కల్సి ఉండటానికి అనుమతిస్తున్నారనియు, అందువలన పిల్లలు అప్పీలుదారు-భర్త ఇంట్లో ఉండటానికి ఇష్టపడుట లేదనియు, ప్రతివాది-భార్య పేర్కొనినారు.

**5.** ఇరు పక్షముల వాదనలు వినిన మీదట, పిల్లల సంరక్షణ గురించి, సవాలు చేయబడిన ఉత్తర్యులో క్రింది కోర్టు జారీ చేసియున్న ఆదేశములను సవరించుట సరియైనదేనని మేము భావించుచున్నాము.

**6.** అందువలన, విడాకుల డిక్రీని ఇవ్వడానికి సంబంధించి ప్రేరేపించబడిన ఉత్తర్వును ధృవీకరించేటప్పుడు, ప్రతి ప్రత్యామ్నాయ ఆదివారం రోజున ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 మధ్య, అప్పీలుదారు-భర్త, ప్రతివాది-భార్య ఇంటి నుండి పిల్లలను బయటికి తీసుకుని వెళ్లుటకు అనుమతించబడినాడు. అప్పీలుదారు-భర్త, పిల్లలను కల్సుకొనుటకు ప్రతివాది-భర్త వద్దకు వెళ్లినప్పుడు, పైన పేర్కొన్న సమయంలో అప్పీలుదారు -భర్తతో పాటు వెళ్లుటకు ఆమె పిల్లలను అనుమతించవలెను. అదే సమయంలో, అప్పీలుదారు- భర్త, పిల్లల స్వాధీనము ప్రతివాది-భార్యకు, అదే రోజు 5.00 గంటలకు సాయంత్రము తప్పని సరిగా అందచేయవలెను. అప్పీలుదారు-భర్త పిల్లలను తన ఇంటికి తీసుకుపోరాదనియు మరియు పిల్లలను ఏ ఇతర ప్రదేశానికి తీసుకు వెళ్లి వారితో కాల క్షేపము చేయవచ్చుననియు, ఇంకనూ ఆదేశించబడినాడు.

**7.** పై ఆదేశములకు లోబడి, ఈ అప్పీలు పరిష్కరించబడినది.కొనసాగింపుగా, పెండింగ్ లో ఉన్న ఏ ఇతర పిటిషన్లు ఉంటే అవి ముగించబడినవి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి  ఆర్. సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి డాక్టర్ బి. శివ శంకర రావు

తేదీ.05.02.2015